www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 26 ఆగస్టు 2023
5
అన్నమయ్య



చంద్రయాన్-3 విజయోత్సవంపై సంబరాలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్



సంబరాలు చేసుకుంటున్న ముస్లిములు

చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ముస్లిము మైనార్టీలు శుక్రవారం విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మౌలానా బొక్తియరి చౌక్ వద్ద గల జామియా మసీదు ముందు భాగంలో మైనార్టీలు మతగురువు సయ్యద్ షరుద్దీన్ ఆధ్వర్యంలో మైనార్టీలు కేకు కట్ చేసి మానవహారంగా ఏర్పడ్డారు. చంద్రయాన్-3 విజయవంతానికి తమవంతు కృషి చేసిన ఇస్రోశాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ చంద్రయాన్-3 విజయవంతం కావడంతో శాస్త్రవేత్తల కృషి ఫలించ్చిందని చంద్రయాన్ విజయవంతం అవ్వడం యావత్తు భారతదేశం గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇస్రో శాస్త్రవేత్తలు మరెన్ని విజయాలు చూడబోతున్నారంటూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, సెల్ పాయింట్ మస్తాన్, న్యూఆంధ్ర ముబారక్‌తో పాటు పట్టణానికి చెందిన మైనార్జీలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పన

- రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ గిరీష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ గిరీష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల జాబితా సవరణపై జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పన ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేరికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నెల రోజులపాటు బిఎల్‌ఒలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఇంటింటి సర్వే 97 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఫామ్-7, ఫామ్-8లను జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల సహకారం కూడా అందించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు, తొలగింపులు, స్త్రీ పురుష నిష్పత్తి, బోగస్ ఓట్లు, తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. బిఎల్‌ఒలు పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల నమోదు పారదర్శకంగా చేపట్టి ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడం వల్ల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని ఇందుకు సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని పేర్కొన్నారు. సుమోటోగా ఓటర్లను తొలగించడం కానీ, చేర్చడం గానీ ఉండదని ప్రతి అంశాన్ని బిఎల్వోలు జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేస్తారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిఎల్‌ఎలను నియమించుకొని అందుకు సంబంధించిన జాబితా తమకు పంపాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా 18 నుండి 19 సంవత్సరాల లోపు యువ ఓటర్ల నమోదుకు రాజకీయ ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓటర్లందరూ ఓటరు జాబితాలో తమ ఓటు ఉందో లేదో ఒకసారి చూసుకుని ఓటు లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. జనవరి-1, 2024కి, 18 ఏళ్లు వచ్చేవారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. వచ్చే ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఓటరు జాబితా ప్రధాన భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించి ఓటర్లకు అవగాహన కల్పించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధించి సంబంధిత అధికారులు బిఎల్‌ఒలు బాగా పనిచేస్తున్నారన్నారు. ఎన్నికల వరకు అధికారులందరూ ఇలాగే పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట మదనపల్లి ఆర్‌డిఒలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రాయచోటి పట్టణంలో కొత్తపల్లిలోని జెండామాను వీధి, రమీజాభాను వీధి లోని బీడీ కార్మికులతో సమవేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులకు వెయ్యి బీడీలు చుడితే కేవలం రూ.200 నుండి రూ.260 ఇస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో పాటు ఇంటి పన్ను, చెత్తపన్ను, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు, వైద్య ఖర్చులు పెరగడంతో వారికి సరిపోవడం లేదని పేర్కొన్నారు. కేరళ, ఇతర రాష్ట్రాల మాదిరి వెయ్యి బీడీలకు రూ.500 ఇచ్చి ఆదుకోవాలన్నారు. బీడీ కార్మికుల ఆసుపత్రులలో వైద్యుల కొరత ఉందని ప్రభుత్వాల వైఫల్యం వలన డిస్పెన్సరీలు మూతపడేదశలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాలు మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. బీడీ కార్మికులు సుధీర్ఘంగా కూర్చుని బీడీలు చుట్టం వలన నడుంనొప్పి ఆస్తమా కిడ్నీ ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ ఇచ్చి ఆదుకోవాలని చెప్పారు. రాయచోటిలో ఆధునిక వసతులతో కూడిన బీడీ సిగార్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కనీసవేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ఇఎస్‌ఐ, ఇపిఎఫ్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు కదీరున్నీసా, ముబీనా, నసీమా, షఫి ముంతాజ్ ఫాయిదా, రఫీఉన్నీసా, రేష్మా, పర్వీన్, షభానా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

ప్రతి కుటుంబ సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదే : ఎంపీ



మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాసులు

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రతి కుటుంబ సంక్షేమం ప్రభుత్వ బాధ్యతని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపగడపకు తిరిగి ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల నుంచి వస్తున్న వినతులను సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను వారి సమక్షంలోనే పరిష్కరించారు. గ్రామంలో నాడు నేడు పనులను పరిశీలించి ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులను కల్పిస్తుందని తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రజల వద్దకే పాలనని మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ, ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలని ప్రతి గడపకు తిరగాలని తెలియజేయడం వల్ల గ్రామాలలో కొన్ని వేళలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాల పట్ల గ్రామీణ ప్రజలు, రోజు కూలీ పని చేసుకునేవారు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. మూడు సంవత్సరాల పాలన ముగిసిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎమ్మెల్యే నుంచి వాలంటరీ వరకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేవిధంగా చర్యలు చేపట్టారని తెలియజేశారు. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలపారు. మండల పరిధిలోని దలవాయిపల్లి గ్రామ హరిజనవాడలో కోదండరామస్వామి దేవస్థాన నిర్మాణానికి రూ.50 వేలు, శ్రీరాములపేటలో నరసింహ స్వామి దేవస్థానానికి రూ.50 వేలు, దలవాయిపల్లి గ్రామానికి చెందిన పెద్ద మస్తాన్ అనే వైసిపి కార్యకర్త ఆర్థిక భారంతో సతమవుతమవుతున్న కారణంగా రూ.90 వేలు అందజేశారు. కార్యక్రమంలో రైల్వేకోడూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్ద బాబుల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఒ రఘురాం, ఎస్‌ఐ రఘురాం, హేమన వర్మ, గ్రామ సచివాలయాల కన్వీనర్ నాగిరెడ్డి హరినాథరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ముస్తాక్, రామనాథం, మల్లికార్జునరెడ్డి, మూగ వెంకట్‌రెడ్డి, రొంపిచర్ల లక్ష్మీనారాయణ, బోధనపు సిద్దు, విజయ్ కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, గృహసారథులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వసూళ్లు ఫుల్.. వసతులు నిల్..

నిరుపయోగంగా నీటి ట్యాంకులు, మరుగుదొడ్లు

ఇదీ పీలేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దుస్థితి

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మౌలిక వసతులు లేకపోవడంతో రిజిస్ట్రేషన్లకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యాలయంలో ప్రతి రోజూ వసూళ్ల ఫుల్ ఉంటున్నాయి. మౌలిక వసతులు మాత్రం లేవు. అక్కడ కనీస మౌలిక సౌకర్యాలు కూడా కరువయ్యాయని, కార్యాలయానికి వచ్చే ప్రజలు మరుగుదొడ్ల కూడా అందుబాటులో లేక ఇబ్బందుల పాలవుతున్నామని పేర్కొంటున్నారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగుదొడ్లకు ఎప్పుడూ తాళాలు వేసి ఉంటాయి. ఫలితంగా భూ క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వినియోగదారులు అత్యవసర పరిస్థితుల్లో మరుగుదొడ్ల అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రిజిస్ట్రేషన్ లావాదేవీల కోసం గంటల కొద్దీ వేచి ఉంటూ, మూత్ర విసర్జనకు వెళ్లడానికి కూడా నానా తిప్పలు పడుతూ అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరీ వేదనకు లోనవుతున్నట్లు సమాచారం. ఇక రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే కస్టమర్ల నుంచి సీటుకోరేటు వంతున ముక్కుపిండి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు బహిర్గతమవుతున్నాయి. ఇక్కడి విధులు నిర్వహిస్తున్న కొందరు అధికార యంత్రాంగం, సిబ్బంది డిజిటల్ లావాదేవీల ద్వారా తమ ఖాతాలు నింపుకోవడంలో చూపుతూన్న ఆసక్తి వినియోగదారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మౌనం ఎందుకు వహిస్తున్నారన్న ప్రశ్నలు, విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని ఇక్కడి వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలంటున్నారు.



నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు, నీటి ట్యాంకు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న టిడిపి నాయకులు

అక్రమ కేసులు బనాయించడం సరికాదు

ప్రజాశక్తి-రాయచోటి

వైసిపి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ పేర్కొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ టిడిపి నాయకులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఇతర నాయకులపై వైసిపి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులకు హైకోర్టులో త్వరగా బెయిల్ మంజూరు కావాలని కోరుతూ హిందూ, ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో పట్టణంలోని బండ్లపెంటలో వెలసిన యూసుఫ్‌షా ఖాదిరి దివానే సాహెబ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పుంగనూరుకు వచ్చిన నేపథ్యంలో ప్రతిపక్షపార్టీ కార్యక్రమాన్ని ఎలాగైనా దెబ్బతీయాలనే దురుద్దేశంతో వైసిపి గూండాలు తెలుగుదేశం పార్టీ నాయకులపై కవ్వింపు చర్యలకు పాల్పడి రాళ్ళదాడి చేయడం జరిగిందిన్నారు. ఈ ఘటనలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని తెలుగుదేశం పార్టీ నాయకులపైనే నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద చంద్రబాబు నాయుడు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఇతర టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. రామ్ ప్రసాద్ రెడ్డి అంగళ్ళు ఘటనలో లేకపోయినా కక్ష్య పూరితంగా మనోవేదనకు గురిచేయాలని ఆయనపై రెండో కేసు బనాయించడం దుర్మార్గపు చర్య అని మైనారిటీ నాయకులు దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరూ భయపడేది లేదని హెచ్చరించారు. చివరకు న్యాయానిదే విజయమని, త్వరలోనే తమ నాయకులందరికీ బెయిలు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఖలీల్, మస్తాన్,అసరప్, షరీఫ్, అబ్దుల్ రహీం, పెయింట్ షాప్ సుహేల్, షాహుల్, అసద్, హుస్సేన్, ఎమ్‌డి అలీ, సలీం, సాబీర్, మసూద్, అబ్దుల్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి మదన, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు, మద్దిరాల అనిల్, ఆనంద్‌రెడ్డి, ఉమేష్ యాదవ్ పాల్గొన్నారు.

కర్తవ్యపథ్ స్థూపానికి మట్టి

ప్రజాశక్తి - పీలేరు

ఆజాదీక అమృత మహోత్సవంలో భాగంగా ఢిల్లీలో నిర్మించనున్న కర్తవ్యపథ్ స్థూపానికి గ్రామాల నుంచి సేకరించిన మట్టి కలిశాన్ని పంపుతున్నట్లు పీలేరు ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. 'నాభూమి-నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం' కార్యక్రమం ద్వారా వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టి కలిశాన్ని దేశ రాజధాని ఢిల్లీకి చేర్చడానికి శుక్రవారం స్థానిక ఎంపిడిఒ తన కార్యాలయం వద్ద నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి, షైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్జాన్‌కు అందజేశామన్నారు. ఈ మట్టి కలిశాన్ని పీలేరు నుంచి కలెక్టరు కార్యాలయానికి, అక్కడి నుంచి ఢిల్లీలోని కర్తవ్య పథ్ అమృత వాటిక స్థూప నిర్మాణ స్థలానికి చేర్చడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో షైన్ సొసైటీ అధ్యక్షుడు బాబ్ జాన్, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, అయ్యప్ప, సూపరింటెండెంట్ సతీష్, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది వినోద్, శ్రీనివాసులు, షైన్ సొసైటీ గౌరవ సలహాదారు ఉద్యా మయూర్ నాథ్ శర్మ, సభ్యులు మంజుల, చిరంజీవి, మల్లి, రెడ్డిరామాచారి, మహేష్, బోదేషా పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులను నగదు బహుమతితో అభినందిస్తున్న డిపో మేనేజర్

ఆదర్శ ఉద్యోగులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ఆర్టీసీ డిపో ఆదర్శ ఉద్యోగులకు నగదు బహుమతులు ప్రధానం చేసినట్లు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2023 జూలై మాసంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు అత్యధిక ఈపికె సాధించిన కండక్టర్ కె.మహేంద్ర, పల్లెవెలుగు సర్వీసులో అత్యధిక ఈపికె సాధించిన మరో కండక్టర్ ఐ.దామోదరంలకు రూ.100 వంతున నగదు బహుమతులు అందించి అభినందించారు. అత్యధిక ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్ బిఆర్‌ఎస్. నాయక్‌కు ప్రథమ నగదు బహుమతిగా రూ.500, డ్రైవర్ ఎస్.రాజేంద్రకు రూ.300 నగదు బహుమతిని అందించి అభినందించారు. కార్యక్రమంలో పీలేరు డిపో సూపర్వైజర్లు కె.సుబ్బమ్మ, అసిస్టెంట్ మేనజర్ (ట్రాఫిక్), గారేజ్ ఇన్‌ఛార్జి హరినాథ్ రెడ్డి, రెడ్డెప్ప, జనార్ధన్, డిపో సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పీలేరు - చెన్నై బస్సు సర్వీసును శుక్రవారం ఉదయం 6 గంటలకు పునః ప్రారంభించినట్లు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్చార్జి హరినాథ్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు బాబు నాయక్, హనీఫ్ పాల్గొన్నారు.



విద్యుత్ సబ్ స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న ఎస్‌ఇ రమణ

విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఎస్‌ఇ తనిఖీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

విద్యుత్ ఎస్‌ఇ ఎస్.రమణ, డిఇ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి రైల్వేకోడూరు విద్యుత్ సబ్‌స్టేషన్లను తనిఖీ చేశారు. పట్టణంలోని సబ్ స్టేషన్, అనంతరాజుపేట సబ్‌స్టేషన్‌లు పరిశీలించి తగు జాగ్రత్తలు తెలిపారు. పట్టణంలోని ట్రాన్స్‌ఫార్మర్లు పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఆపరేషన్ సిబ్బంది అందరికీ భద్రత విషయాలు గురించి చెప్పారు. లైన్ వర్క్స్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎడి భాస్కరరావు, ఎఇ యోగానంద, సిబ్బంది పాల్గొన్నారు.

ఎపి గిరిజన సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

రాయచోటి టౌన్ : ఎపి గిరిజన సమాఖ్య నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం గిరిజన సమాఖ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథనాయక్ అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన జిల్లా అధ్యక్షుడుగా రెడ్డికేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, కోశాధికారిగా గుండా శివలక్ష్మి, ఉపా ధ్యక్షులుగా రవినాయక్, రాజారాం నాయక్, పోలూరు రమేష్ రెడ్డియ్య, పోలా వెంకటయ్య, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా మల్లికార్జున నాయక్, బోకే కృష్ణవేణి, పూజారి రామచంద్రయ్య, దేవరాణి, వెంకట సుబ్బయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఐ జిల్లా కమిటీ కార్యదర్శి పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ కమిటీ కార్యవర్గ సభ్యులు గిరిజనుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు రాజీలేని పోరాటాలు చేయాలంటూ పిలుపునిచ్చారు.



రక్తదానం చేస్తున్న యువత

రక్తదానానికి యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి -రాజంపేట అర్బన్

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని, రక్తదానాన్ని మించిన దానం లేదని విఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గంలో కొత్త బోయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వి ఆర్ విత్ యు ఆధ్వర్యంలో సేవియో సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి ఆర్ విత్ యు జిల్లా అధ్యక్షులు వెల్లాల నితీన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానాన్ని మించిన దానం మరొకటి లేదని పేర్కొన్నారు. మనం ప్రాణాలతో ఉంటూ మరొక ప్రాణాన్ని కాపాడమే మానవతా లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానం శిబిరంలో రక్తదానం చేసిన వారికి సేవియో సంస్థ రూ.మూడు లక్షలు యాక్సిడెంటల్ బెనిఫిట్ కలిగిన ఇన్సూరెన్స్ పత్రాన్ని అంద చేసినట్లు తెలిపారు. రక్తదానం మించిన దానం మరొకటి లేదని తెలిపారు. మనం రక్తం దానం చేయడం వలన ఎందరో ప్రాణాలను కాపాడ వచ్చునని తెలిపారు. రక్తదానం చేసిన వారు వారి కుటుంబంతో పాటు మరో కుటుంబాన్ని కూడా ఆదుకున్న వారవుతారని తెలిపారు. కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శివయ్య హాజరయ్యారు. రక్తదాన శిబిరంలో 150 మంది దానం చేసినట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి కడపకు చెందిన భోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ వారు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వి ఆర్ విత్ యు టీం లీడర్ రేష్మ భాను, హేమంత్, ప్రియాంక, చరణ్, ముక్తియార్, నవీన్, నాగార్జున, గంగోత్రి, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి పోస్టుల కౌన్సెలింగ్‌లో గందరగోళం

- సిహెచ్‌ఒ వర్సెస్ ఎంపిహెచ్‌ఇఒల వాగ్వాదం
- రేషియో అంశంపై బాయ్‌కాట్‌ల పర్వం
- రాష్ట్ర డైరెక్టర్ జోక్యంతో సర్దుబాటు



కౌన్సెలింగ్‌లో అధికారులను నిలదీస్తున్న ఎంపిహెచ్‌ఇఒలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పిహెచ్‌సి పోస్టుల కౌన్సెలింగ్‌లో గందరగోళం నెలకొంది. స్థానిక డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో రెండ్రోజులుగా 143 జిఒ అమలులో భాగంగా జోన్-4 పరిధిలోని ఉమ్మడి కడప, చిత్తూరు, కర్నూలు, అనంతపురం, జిల్లాలోని 630 పిహెచ్‌సిల్లో 14 మంది ఉద్యోగుల నియామకం ప్రకారం కౌన్సెలింగ్ చేపడుతున్న సంగతి తెలిసిందే. రెండోరోజైన శుక్రవారం సాయంత్రం 220 సిహెచ్‌ఒ, ఎంపిహెచ్‌ఇఒ పోస్టుల రేషియో అమలు అంశంపై గందరగోళం నెలకొంది. ఒక సిహెచ్‌ఒతోపాటు ఇద్దరు ఎంపిహెచ్‌ఇఒలను రేషియో కౌన్సిలింగ్ పిలవాల్సిన నేపథ్యంలో కౌన్సెలింగ్ ప్రారంభానికి ముందే సిహెచ్‌ఒలను ఆప్షన్స్ నిర్ధారించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. మొదటి ఆప్షన్ అమలు చేయడంతో సీనియర్లు అయిన సిహెచ్‌సిలకే ప్రాధాన్య పోస్టులు లభించే అవకాశం ఉందని, మిగిలిన అప్రధ్యాన్య పోస్టులకు ఎంపిహెచ్‌ఇఒలను పరిమితం చేయడం పట్ల వాగ్వాదం చోటుచేసుకుంది. చివరికి ఎంపిహెచ్‌ఇఒలు, సిహెచ్‌సి తమ పంతమే నెగ్గాలనే ధోరణితో పరస్పరం భాయ్‌కాట్‌లు చేసుకోవడం ఉత్కంఠను కలిగించింది. ఆర్‌డి రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఉన్నతాధికారిని సంప్రదించడంతో వారి సలహా మేరకు సిహెచ్‌ఒలకు ప్రాధాన్యత ఇచ్చి కౌన్సెలింగ్ కొనసాగించారు. చేసేదేమీ లేకపోవడంతో మిగిలిన అప్రధాన్య పోస్టులకు సిహెచ్‌సి, ఇద్దరు ఎంపిహెచ్‌ఇఒలు కౌన్సిలింగ్‌కు హాజరు కావడం గమనార్హం. సహజంగానే సిహెచ్‌ఒలు సీనియర్లు ఉండడం అందరికీ తెలిసిందే. సీనియారిటీ ప్రాతిపదికన సిహెచ్‌ఒలను పిలిచి ఎక్కడికి వెళ్తారని అడిగిన తర్వాత కౌన్సెలింగ్ కొనసాగించారు. రెండవ రోజు కౌన్సి లింగ్ సమయంలో కూడా వేకెన్సీ పోస్టుల జాబితాలను వెల్లడించ కుండానే, అప్పటికప్పుడు వేకెన్సీలను చూసుకుని కౌన్సిలింగ్ నిర్వహించడమేమిటనే అంశం చర్చనీయాంశమైంది.


సిసిరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ముక్కా సాయివికాస్‌రెడ్డి

సొంత నిధులతో సిసిరోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి -ఓబులవారిపల్లి

మండలంలో ముక్కావారిపల్లి గ్రామంలో ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులతో ముక్కా సాయివికాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాని తీర్చేందుకు సొంత నిధులతో సి. సి రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అరవ శ్రీధర్, ఉపసర్పంచ్ ఎర్రబాబు, రవిశంకర్‌రెడ్డి, ముక్కా రామసుబ్బారెడ్డి , కొత్త చెంగల్ రెడ్డి, మహబూబ్‌బాషా, మస్తాన్, నౌషద్‌బాషా, గఫార్, మహమ్మద్, అలీషేక్, అబ్దుల్లా, తురకపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు వేమిలేటికోటలో పల్లెబాట

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లెబాట కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపిడిఒ శంకరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మండలంలోని వేమిలేటికోట పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు కొత్తపల్లి నుంచి ప్రారంభమై బావగారుపల్లి, అచ్చమ్మకోట, ఓబుల్‌రెడ్డిగారిపల్లి, వేమిలేటికోట, బండిమీదపల్లె మీదుగా పల్లెబాట కార్యక్రమం సాగుతుందన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి హాజరవుతారని అన్నారు. మండలలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు , గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

స్టడీ అవర్స్‌తో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గాలివీడు


స్టడీ అవర్స్‌లో విద్యార్థులు

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు స్టడీ అవర్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కానాల శివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించి చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 568 మార్కులతో సాధించి ప్రభుత్వ పాఠశాలను ప్రథమ స్థానంలో నిలిపారన్నారు.

నేడు మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి రాక

ప్రజాశక్తి-కలికిరి

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కలికిరి వస్తున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి బెంగళూరుకి విమానం మార్గంలో చేరుకుని అక్కడినుంచి రోడ్డు మార్గాన సాయంత్రం నాలుగు గంటలకు కలికిరి ఆర్అండ్‌బి అతిథి గృహానికి చేరుకుంటారని తెలిపారు. ఆది, సోమ, మంగళవారం మూడు రోజులు పాటు పీలేరు నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. 30న సాయంత్రం పర్యటన ముగించుకుని తిరిగి హైదరాబాద్ కు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.


వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా విశ్వనాథ్

ప్రజాశక్తి-ములకలచెరువు


టంగుటూరి విశ్వనాథ్

వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా టంగుటూరి విశ్వనాథ్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు మంత్రి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇంకా అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షులుగా మాలిక్


మాలిక్

బి.కొత్తకోట : వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మాలిక్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం శుక్రవారం ఆయనకు నియామక ఉత్తర్వులను అందజేసింది. ఈ సందర్భంగా మాలిక్ మాట్లా డుతూ పార్టీ బలోపేతానికి తాను చేసిన సేవలను గుర్తించి తనను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పాగొండ ఖలీల్‌అహ్మద్, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

గిరిజనులకు మొండిచేయి

ప్రజాశక్తి - వేంపల్లె

గిరిజనులకు భూ పంపిణీ చేయడంలో వైసిపి ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని టిడిపి ఎస్టీ సెల్ కడప పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ ఆరోపించారు. శుక్రవారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును ఆయన కలిసి గిరిజనుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలన అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల కాలంలో గిరిజన అభివృద్ధి పూర్తిగా మరు గున పడిందని చెప్పారు. గిరిజనులు నివసించే ప్రాంతాలలో మౌలిక సౌక ర్యాలను మెరుగుపరచక పోవడంతో అభివృద్ధికి దోహదపడే సంక్షేమ పథకా లన్నీ వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని వాపోయారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు భూమి లేని గిరిజనుల కోసం ఎకరం, రెండు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసేందుకు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేసిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూమి కొనుగోలు పథ కాన్ని రద్దు చేసిందని విమ ర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత భూ పంపి ణీ చేయాలని ఆయన చంద్రబాబునాయుడును కోరారు.

ఓటర్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-సుండుపల్లి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ఓటర్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి బిఎల్‌ఒలను ఆదేశించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్ఒ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ దాదాపుగా 98 శాతం పూర్తయిందని పెండింగ్ జాబితా ప్రక్రియను కూడా పూర్తి చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మరణించిన వారి ఓటును తొలగించి, కొత్తవారిని కూడా నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైన రాజకీయ నాయకులు ఒత్తిడికి గురిస్తే తనకు సమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్, సూపర్వైజర్లు , బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఇసుక సమస్యను పరిష్కరించాలి

సుండుపల్లి : మండలంలో గత నెల నుంచి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గృహ లబ్దిదారులు శుక్రవారం రాజంపేట ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులు చెబుతున్నారని, ఇసుక, మట్టి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తమకు సకాలంలో ఇసుక, మట్టి కొరతను తీరిస్తే ఇంటి నిర్మాణాలను చేపడతామని చెప్పారు. హౌసింగ్ అధికారులతో చర్చించి ఇసుక సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డిఒ హామీనిచ్చారని చెప్పారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -బి.కొత్తకోట


విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పిటిఎం మండలం కట్నగల్లు రామాలయం గుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమాలోల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందు తున్నాయని అన్నారు. ప్రత్యేకంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఎనలేని సేవలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా కుల, మతాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గిరిధర్ రెడ్డి, ఎంపిపి మహమ్మద్, జడ్‌పిటిసి శివన్న, కొండా సిద్ధార్థ, మాజీ ఎంపిటిసి రమణ, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆవులు, గేదెలపై పిచ్చికుక్క దాడి


రైతులకు సూచనలిస్తున్న పశువైద్యాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని కసిరెడ్డి గారిపల్లె పంచాయతీ కొత్తపల్లికి చెందిన పాడి రైతులకు సంబంధించిన పది ఆవులను, గేదెలకు పిచ్చికుక్క తీవ్రంగా గాయ పరిచిందని పశువైద్యాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. గాయపడిన పశువుల వద్దకు వెళ్లి పరీక్షలు చేసినట్లు తెలిపారు. గాయపడిన ఆవులు, గేదెలకు టిటి టీకాలు వేశామన్నారు. పశు యజమానులు పిచ్చికుక్క గాయపరిచిన పశువులకు క్రమం తప్పకుండా పశు వైద్యులు సూచించిన ఎఆర్‌వి టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. గాయపడ్డ పశువులను ఆరోగ్యంగా పశువులకు దూరంగా ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో ఎహెచ్ఎ గణేష్, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ములకలచెరువు


దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసులు

మండల కేంద్రమైన పిటిఎంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు ఎక్కువ రోజులు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. మంచినీటి డ్రమ్ములు, పాత్రలపై మూతలు పెడితే దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని అన్నారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. జ్వరం, తలనొప్పి, జలుబు వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయవద్దని చెప్పారు. సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిచారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అర్హులు అందరికీ గృహాలు మంజూరు చేయాలని పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న హౌసింగ్ కాలనీలో ఇంటిని ఇప్పించాలన్నారు. డ్వాక్రా సిబ్బంది స్థానిక కౌన్సిలర్‌తో కలిసి లబ్ధి దారులకు అవగాహన కల్పించి వారిచేత రూ.35000 కట్టించే కార్యక్రమం వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయం వారీగా టార్గెట్ పెట్టుకుని ఇంటి నిర్మాణాలను త్వరలో పూర్తి విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్‌లు వైయస్ మనోహర్ రెడ్డి, హాఫీజ్ , కమిషనర్ నరసింహారెడ్డి, హౌసింగ్ డిఇ, రమణారెడ్డి, కౌన్సిలర్లు , హౌసింగ్ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది,సచివాలయం అడ్మిన్ సెక్రెటరీ లు,అమేనిటి సెక్రటరీ లు పాల్గొన్నారు.

నీటిని ఆదా చేద్దాం

పులివెందుల టౌన్ : నీటిని ఆదా చేసి భావితరాలకు భరోసా ఇద్దామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం జల శక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులచే కళాశాల నుంచి పూల అంగళ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. పూల అంగళ్ల కూడలి వద్ద మానవహారం గా ఏర్పడి నీటిని ఆదా చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ నరసింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

మినుము, జొన్న విత్తనాల కోసం ప్రతిపాదనలు

చాపాడు : మండల పరిధిలో ఆరుతడి పంటలు సాగు చేపట్టే రైతుల కోసం మినుము, జొన్న విత్తనాల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు వ్యవసాయ అధికారి మ్యాగీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 8వందల క్వింటాళ్ల మినుము, 3వందల క్వింటాళ్ల జొన్న విత్తనాలు అవసరమని కోరామన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా కేసి కాలువకు నీటి విడుదల ఆలస్యం అవుతుందన్నారు. దీంతో వరి పంట సాగు తగ్గే అవకాశం కనిపిస్తుందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు ఆర్‌బికెలలో ఇప్పటికే సిద్ధంగా ఉంచామని తెలిపారు.

శ్మశాన స్థల మంజూరుపై హర్షం

ఖాజీపేట : శ్మశాన స్థలం ఏర్పాటుపై ఎమ్మెల్యే రఘురామిరెడ్డి స్పందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక బిసి కాలనీలో గడపగడపకూ మన ప్రభుత్వం మన్నా చర్చి పాస్టర్ పుష్పలత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు స్థానికులు శ్మశాన ఏర్పాటుకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్యేను మైదుకూరు నియోజకవర్గ సమన్వయ కర్త నాగిరెడ్డిని, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ గంగారెడ్డిని పాస్టర్ పూలమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో బిషప్, ఎబినేజర్ పాస్టర్ పాస్టర్‌శేఖర్, మురళి, రాష్ట్ర మాల మహానాడు నాయకులు సిఐటియు మండలఅధ్యక్షులు పుల్లూరు నారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

వారసత్వ సంపదపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని అద్భుతమైన వారసత్వ సంపద పట్ల నేటితరం విద్యార్థుల్లో అవగాహన అవసరమని భారత జాతీయ కళా వారసత్వ సంస్కృతి పరిరక్షణ సంస్థ ఇంటాక్ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నపరెడ్డి అన్నారు. జాతీయ అధికారుల సూచన మేరకు నగరానికి చెందిన 13 హైస్కూల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు జాతీయ, రాష్ట్ర, జిల్లాలోని వారసత్వ సంపద తదితర అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంతర్జాతీయ ఖ్యాతి గల గండికోటతో పాటు అన్ని రకాల వారసత్వ ప్రదేశాలు, సంపదలు ఉన్నాయని వాటి గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి పౌరునిపైన ఉందన్నారు. వాటి విలువ తెలిసినప్పుడే భవిష్యత్ తరాలకు వాటిని అందించే ప్రయత్నం చేయగలమన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఇంటాక్ అనంతపురం చాప్టర్ కన్వీనర్ న్యాయవాది రాంకుమార్ ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకటరామి రెడ్డి, ఇంటాక్ కడప జిల్లా కో కన్వీనర్ పి.వి. సుబ్బారెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజులతో కలిసి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు జాతీయ రాష్ట్ర జిల్లాలోని వారసత్వ పర్యాటక భౌగోళిక అంశాలపై అరగంట పాటు ఇద్దరు విద్యార్థులు ఒక బృందంగా రాత పరీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇంటాక్ సీనియర్ సభ్యులు లయన్ కె. సంజీవ రెడ్డి, బోగాల కొండారెడ్డి, కార్యాలయ కార్యదర్శి రాఘవేంద్ర వర్మ, ముఖేష్ కుమార్, గొబ్బూరి కోటేశ్వర రావు, బాబు, వినయ్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటోలు అందజేస్తున్న చిన్నపరెడ్డి

వైభవంగా వరలక్ష్మీ వ్రతం

కలకడ : మండలంలో వరలక్ష్మి వ్రతం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోని మహిళలు కఠిన ఉపవాసాలు ఉండి అష్టలక్ష్మి దేవతలను పూజించి తమ మొక్కలు తీర్చుకు న్నారు. అనంతరం గ్రామ పరిసరాల్లో ఉన్న నాగదేవతలను పూజించి పుట్టలకు పాలు పోసి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా మండలంలోని ప్రజలకు ఎంపిపి శ్రీదేవి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. **రామాపురం :** మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం దేవాలయంలో శ్రావణ మాసంలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా నిర్వహి ంచారు. నీలకంఠరావుపేట. హసనపురం.తదితర గ్రామాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మహిళలు పాల్గొన్నారు. **నందలూరు :** మండల కేంద్రంలోని అరవపల్లిలో వెలసిన శ్రీ ముత్తు మారమ్మతల్లి ఆలయం, నాగిరెడ్డి పల్లెలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లతోపాటు అమ్మవారి ఆలయా లలో తమ కష్టాలు తొలగిపోయి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని వ్రత పూజలు నిర్వహించారు. **తంబళ్లపల్లి:** మల్లయ్య కొండపై గౌరమ్మ గుట్టలో వెలసిన గౌరీదేవి ఆలయంలో పూజారి శేఖర్ అమ్మవారికి వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకరణ చేసి వరలక్ష్మీ వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యతను వివరించారు. మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, జాకెట్లు పంపిణీ చేశారు.


నూతన నగర పంచాయతీ కమిషనర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

నగర పంచాయతీ కమిషనర్‌గా మనోహర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా మనోహర్ శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం సత్యసాయిజిల్లా కదిరి మున్సిపాలిటీ కేటగిరి-1 మేనేజరుగా పనిచేస్తున్న ఆయనను బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ మున్సిపల్‌శాఖ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేసి నగర పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యమినవుతానన్నారు. ప్రస్తుత కమిషనర్ నరసింహ ప్రసాద్ పుంగనూరు కమిషనర్‌గా ఉంటూ బి.కొత్తకోట నగర పంచాయతీకి ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. నూతన కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించి సాదరంగా ఆహ్వానించారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మనోహర్‌కు నగర పంచాయతీ కార్యాలయ కన్వీనర్లు, సిబ్బంది దుశ్శాలువా ఘనంగా సత్కరించారు.

క్రైం కార్నర్

చెరువులో పడి గుర్తుతెలియని మహిళ మృతి

ప్రజాశక్తి-ములకలచెరువు


చెరువులో పడి మృతి చెందిన మహిళ


మండలంలోని బురకాయలకోట గ్రామ సమీప చెరువులో గుర్తు తెలియని మహిళ శుక్రవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గత మూడు రోజులుగా మతిస్థిమితం లేని మహిళ బురకాయలకోట గ్రామంలో తిరుగుతూ ఉండేదని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం అందరూ చూస్తుండగానే చెరువులోకి దూకి మృతి చెందినట్లు స్థానికుల నుంచి సమాచారం తెలుసుకున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. మృతురాలిని ఎవరైన గుర్తిస్తే సమాచారమివ్వాలని ఎస్ఐ కోరారు.

తంబళ్లపల్లిలో మరొకరు..

తంబళ్లపల్లి : బావిలో పడి ఒక వ్యక్తి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. కలకడ మండలం నడిచెర్ల కు చెందిన రాఘవేంద్రచారి(53) అనంతపురం జిల్లా ధర్మవరంలో బ్యాంకులో పని చేస్తూ కుటుంబంతో అక్కడే స్థిరపడ్డారని తెలిపారు. కొన్నాళ్లుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతూ ఉండేవాడని అన్నారు.. రెండు నెలల క్రితం మండలంలోని కుక్కరాజుపల్లిలో ఉన్న అతని చిన్న నాన్న సుబ్బరాజు ఆచారి ఇంటికి వచ్చి అక్కడే ఉంటు గ్రామంలో తిరిగేవాడని చెప్పారు. ఈ క్రమంలో నరసింహస్వామి ఆలయం పక్కన ఉన్న బావిలో నాలుగు రోజుల క్రితం పడిపోయినట్లు తెలిపారు. కనిపించకుండా పోవడంతో ధర్మవకరం వెళ్లి ఉంటాడని అనుకున్నారు. అయితే శుక్రవారం బావిలో మృతదేహం తెలియాడుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించాని. ఎస్ఐ లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రవినాయక్, విఆర్ఒ శ్రీనివాసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీశామన్నారు. పంచనామ నిర్వహించి పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి-గాలివీడు


బుడ్డా రాజా (ఫైల్ ఫొటో)

మండల పరిధిలోని ముదివేడు గ్రామ సమీపంలోని ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని అరవీటివాడపల్లికి చెందిన బుడ్డరాజా(50), రమణ అనే ఇద్దరు గాలివీడు నుంచి బెంగుళూరుకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా ముదివేడు గ్రామ సమీపంలోని పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. గాయపడిన వారిని 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుడ్డా రాజా మృతి చెందాడని చెప్పారు. మృతదేహాన్ని శపరీక్ష అనంతరం బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. రమణ స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని తెలిపారు. మృతునికి భార్య రత్నమ్మ, కొడుకు హరికృష్ణ, కూతురు అశ్విని ఉన్నారని చెప్పారు. మృతుడి అన్న కొడుకు బుడ్డా నరేష్ మృతి చెంది నాలుగురోజులు గడవక ముందే బుడ్డా రాజా మృతి చెందడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

బి.కొత్తకోట : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న జయమ్మ అనే మహిళ శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీ సుల వివరాల మేరకు.. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో గురువారం ప్యాసింజర్ ఆటో, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో జయమ్మ (52) తీవ్రంగా గాయపడింది. గాయపడిన జయమ్మను హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

పీలేరు : ఆర్‌టిసి బస్సు, ద్విచక్ర వాహనం ఢీ కొని ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడిన సంఘటన పీలేరు పట్టణంలో చోటు చేసుకుంది. పీలేరు అదనపు ఎస్ఐ రమణయ్య వివరాల మేరకు శుక్రవారం పీలేరు మండలం, మేళ్ళచెరువు గ్రామం, నల్లగుట్టపల్లికి చెందిన మీనాక్షి (22), చెన్నప్పగారిపల్లికి చెందిన రెడ్డయ్య భార్య విజయలక్ష్మి (23), పీలేరు కోటపల్లికి చెందిన కవిత ముగ్గురూ కూలి పనులకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. తిరుపతి రోడ్డులోని శశి ఆర్థో ఆస్పత్రి ఎదురుగా హిందూపురం డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. హుటా హుటిన వారిని అక్కడే ఉన్న శశి ఆర్థో ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన విజయలక్ష్మిని వైద్యులు స్కానింగ్‌కు తరలించేక్రమంలో మృతిచెందినట్లు తెలిపారు. విజయలక్ష్మి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు మహిళలకు చికిత్స అందించారు. మృతురాలి అన్న కుంచా రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదనపు ఎస్ఐ రమణయ్య కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏడు తులాల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి -పోరుమామిళ్ల


అరెస్టయిన నిందితులతో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి

పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో దొంగిలించబడిన ఏడు తులాల బంగారమును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికా ర్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బస్టాండ్ ఆవరణంలో ఏడు తులాల బంగారు ఆభరణాలను ఈ నెల 6న గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ప్రకాశంజిల్లా, సిఎస్ పురం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన మద్దిశెట్టి అనంతమ్మ, భర్త రమణయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని గురువారము మార్కాపురం క్రాస్ రోడ్డు వద్ద నిందితులు వేముల జ్యోతి, వేముల బాలవెంకటస్వామిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.